TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 91 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మార్చి 02, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఏపీ అభివృద్ధికి పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగుతున్నారు

- మారీచులతో యుద్ధం చేస్తున్నా
- పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన
- ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక
- జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువులే ఆగిపోతాయి
- కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన
- జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల



2

ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. - పీపుల్స్ మోటివేషన్, విజయవాడ

## మేడిగడ్డ వద్ద బిఆర్ఎస్ వీరంగం



- అనుమతి లేకున్నా దూసుకుపోయిన కార్యకర్తలు
- పోలీసులను అడ్డుకునే యత్నం

3

## రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు

- విద్యావిధానంపై కమిషన్ నిర్ణయం
- అఖిలపక్షంలో చర్చించి కౌలురైతులకు చేయూత
- పౌరసమాజం నేతలతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

2



## సునీత ముసుగు తొలగిపోయింది

- ఆమె ఎవరి మనిషో తేలిపోయింది
- వివేకా హత్య ఎప్పుడు జరిగిందో తెలియదా
- కౌంటర్ అటాక్ చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి

3

## ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

- రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు

హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :

నగరంలో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. అయితే దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంత మయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.




## దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

4

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఏపీ అభివృద్ధికి పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగుతున్నారు





- మారీచులతో యుద్ధం చేస్తున్నా
- పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన
- ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక
- జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువులే ఆగిపోతాయి
- కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన
- జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

**విజయవాడ, మార్చి1(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన' పథకం కింద అక్టోబరు–డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య, ఈ చెరగని ప్రేమానురాగాల మధ్య, దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం పామర్రు నుంచి చేస్తున్నానని అన్నారు. ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని అన్నారు. ఆలోచన చేయమని అడుగుతున్నా. గతానికి ఇప్పటికి మధ్య చిన్న తేడా చెబుతా. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, అర్హత ప్రమాణాలను పెంచాం. ఇన్ కమ్ లిమిట్స్ పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్ కమ్ లిమిట్ ను, ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం అని వివరించారు. గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రాకూండా పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నాం అని వివరించారు. విద్యాదీవెనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నాం. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్ ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవ త్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో 1100 కోట్లు కలుపుకొంటే.. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు. లా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చాం. ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే 73 వేల కోట్లు చేశామని వివరించారు. పేద కుటుంబాల్లో ప్రతి పాపా, ప్రతి బాబూ గొప్ప చదువులతో గొప్ప డిగ్రీలతో ఇంజనీర్లు గానూ, కలెక్టర్లుగానూ, డాక్టర్లుగానూ, పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగానూ వారంతా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఆ కుటుంబాల తలరాతలన్నీ మారాలని, భవిష్యత్ బాగుండాలని అడుగులు వేస్తూ వచ్చాం. ఇక్కడున్న ప్రతి తల్లిదండ్రులనూ, పిల్లలనూ ఈ కార్యక్రమం టీవీ ద్వారా చూస్తున్న ప్రతి తల్లిదండ్రినీ గమనించమని కోరుతున్నానని అన్నారు. గత 30 సంవత్సరాలు తీసుకుంటే, అప్పటికి, ఇప్పటికి తీసుకుంటే వస్తువులు, సేవలు, టెక్నాలజీ అయినా ఎంతగా మారిపోయాయో, మారుతూ వస్తున్నాయో ఇవన్నీ కూడా మనమంతా చూస్తున్నాం. కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే అనుకొనే చదువులు కాదు.. ఏదో ఒక డిగ్రీ తీసుకుంటే పర్వాలేదని అనుకొనే చదువులు కాదు.. ఈరోజు కావాల్సిన చదువులు క్వాలిటీ చదువులు. ఇవాళ తరం రేపు భవిష్యత్ లో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే క్వాలిటీ చదువులు మన పిల్లలకు అవసరం. ఇంగ్లీషు మీడియం తెచ్చినందుకు మెచ్చుకోవాల్సింది పోయి.. ఒక చంద్రబాబుతో యుద్ధం చేయాల్సి వస్తోంది.. వీళ్లందరితో పాటు ఒక దత్తపుత్రుడితో కూడా యుద్ధం చేయాల్సి వస్తోంది. గవర్నమెంట్ బడులు మారాలని ఆరాటపడటం తప్పు. ఇంగ్లీషు మీడియం తేవాలని తపన పడటం తప్పు. ఇంత మందితో యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. వాళ్ల పిల్లలేమో ఇంగ్లీషుమీడియం చదవాలి, కానీ మన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాడానికి మీ జగన్ అడుగులు వేస్తే మాత్రం తెలుగు భాష అంతరించి పోతుందని ఏకంగా యాగీ చేస్తూ మనమీద యుద్ధాన్ని ప్రకటిస్తున్నారు. పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధం, డబ్బులున్న వారికి ఒక చదువులు, డబ్బుల్లేని వారికి మరో చదువులుగా జరుగుతున్న యుద్ధం. మీ కష్టాలు మీ భావాలు తెలిసిన మీ అన్నగా మీ తరఫున ఒక విప్లవంగా, తిరుగుబాటుగా విద్యారంగంలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకొచ్చాం అని జగన్ వివరించారు. మొట్ట మొదటిసారిగా నాడునేడుతో స్కూళ్లన్నీ రూపురేఖలు మారుస్తూ, 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూములో ఐఎఫ్ పీ ప్యానెల్స్ తీసుకొస్తూ అడుగులు పడింది కూడా ఈ 57 నెలల కాలంలోనే అన్నారు. చదువుతున్న పిల్లల డిగ్రీలకు ప్రయోజనం ఉండేలా మొదటిసారి ఒక ముఖ్యమంత్రిగా పిల్లలు ఏం చదువుతున్నారు, కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావాలి, భావి పౌరులుగా నిలబెట్టడానికి చదువుల్లో ఏమేం మార్పులు తీసుకురావాలన్న ఆలోచన చేసిన ముఖ్యమంత్రి కేవలం మీ అన్న మాత్రమేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ ఐబీ సర్టిఫికెట్లు చేతిలో పుచ్చుకొని హార్వర్డ్, ఎంఐటీ, ఎల్ ఎస్ సీ, ఎల్ బీఎస్ వంటి వర్సిటీల్లో అందుబాటులో ఉన్న కోర్సులు ఆన్ లైన్ లో సర్టిఫికెట్లను సొంతం చేసుకొని ఇంత క్వాలి÷డ్ పర్సనల్ గా బయటకు వచ్చి మరో 10–15 సంవత్సరాల్లో ఉద్యోగాలకు అప్లికేషన్ పెడితే మన పిల్లలకు ఉద్యోగాలు అంతర్జాతీయంగా పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల్లో అందరికన్నా ముందుగా ఉంటారు. బతుకులు, తలరాతలు, భవిష్యత్తు మారుతుందన్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు చేసిన పరిపాలన వల్ల మంచి జరిగింది ఇదీ అన్నది ఒక్కటంటే ఒక్కటీ లేదు. గ్రామంలో, సామాజిక వర్గాలకు, అవ్వాతాతలకు, రైతన్నలకు, అక్కచెల్లెమ్మలు, చదువుకుంటున్న పిల్లలు, జాబుల కోసం వెతుక్కుంటున్న పిల్లలకు ఇది చేశానని చెప్పే పరిస్థితి లేదు. మారీచులతో యుద్ధం చేస్తున్నాం. మంచి చేయడానికి మీ బిడ్డ, మీ అన్న నాలుగు అడుగులు ముందుకేస్తే 8 అడుగులు వెనక్కు లాగాలన్న శక్తులతో యుద్ధం చేస్తున్నాం. వాళ్లు చేస్తున్న యుద్ధం కేవలం జగన్ తో కాదు. జగన్ అనే ఒక్కడు పక్కకు తప్పుకుంటే జరిగే నష్టం ఏమిటన్నది ప్రతి ఇంట్లో ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి పాప, పిల్లాడు ఆలోచన చేయాలని అన్నారు. జగన్ అనే ఒక్కడు పక్కకు పోతే పిల్లల చదువులు ఉండవు, గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీషు మీడియం ఉండదు, 100 శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ కథ దేవుడెరుగు. విద్యారంగం గాలికిపోతుంది. ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష, పేదవాడికి ఇంటికే మందులిస్తున్నది, వ్యవసాయం గాలికి ఎగిరిపోతుంది, రైతన్న పూర్తిగా చతికిలబడి పోతాడు, అక్కచె÷–లలెమ్మల బతుకులు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు.

# జనసేనకు చేగొండి గుడ్‌బై

- వైకాపాలో చేరిన సూర్యప్రకాశ్

**గుంటూరు, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

జనసేనకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని సీఎం కార్యాలయానికి వచ్చిన ఆయన.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనసేనాని తీరును ఎండగట్టారు. పార్టీ నేతలతో కూడా మాట్లాడే టైం లేదా?.. కనీసం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయలేరా? అని పవన్‌ను ప్రశ్నించారు సూర్యప్రకాశ్. 'జనసేనలో నేను పని చేసిన ఈ ఆరేళ్లలో అరగంట మాత్రమే నాతో పవన్ మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా.. చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారు. సామాజిక న్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదు. జనసేనలో మాట్లాడే స్వేచ్ఛ ఉండదని సూర్యప్రకాష్ అన్నారు. ఆయన నాదెండ్ల మనోహర్ చెప్పే మాటలు తప్ప ఎవరి మాటలూ వినరు. సలహాలు సూచనలు ఇవ్వొద్దనే నాయకుడ్ని పవన్నే చూశా. ఇలాంటి వ్యక్తి పార్టీని నడిపేకంటే క్లోజ్ చేసి ఇంట్లో కూర్చుంటే మంచిది. అవసరం ఉన్నంతసేపు హరిరామజోగయ్యని వాడుకున్నారు. టీడీపీతో పొత్తు పెట్టుకున్నాక జోగయ్యను ఎందుకు వదిలేశారు?. ఏం లబ్ది చేకూరటం వలన చంద్రబాబు పంచన చేరారు?.. మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిరామ జోగయ్య కుమారుడే ఈ సూర్య ప్రకాష్. జనసేనలో గత కొన్నేళ్లుగా కీలక నేతగా వ్యవహరిస్తూ వచ్చారు. ఇక.. పొత్తులో భాగంగా జనసేన తరఫున 24 సీట్లు దక్కించుకున్న పవన్‌పై హరిరామ జోగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న సంగతి తెలిసిందే.

# వైకాపాలోకి పులివెందుల టిడిపి నేత

- సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరిన సతీష్ రెడ్డి

**అమరావతి, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

పులివెందుల టీడీపీ నేత సతీష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, 27 సంవత్సరాలుగా తాను టీడీపీ కోసం పని చేశానని, తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆహ్వానించారని పేర్కొన్నారు. నాతో వైఎస్సార్‌సీపీ నేతలు టచ్‌లోకి వచ్చాక చంద్రబాబు రాయబారం పంపారు. ఇంతకాలం పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు తన స్వార్థం కోసం మళ్లీ రాయబారం చేశారు. చంద్రబాబు నాయకత్వం రోజురోజుకీ దిగజారి పోయింది. ఇప్పుడు టీడీపీలో లోకేష్ పెత్తనమే నడుస్తోంది. సీనియర్లకు గౌరవం లేదు. టీడీపీ ఒక వ్యాపార సంస్థగా మారింది. వైఎస్ ఫ్యామిలీని నేను ఇబ్బంది పెట్టినా జగన్ నా మీద ఎంతో ప్రేమ చూపించారని సతీష్‌రెడ్డి చెప్పారు. ఈ ప్రేమ, ఆప్యాయతను ఎప్పటికీ మర్చిపోలేను. అలాంటి మంచి ఫ్యామిలీపై నేను ఎందుకు పోరాటం చేశానా అనిపించింది. సీఎం జగన్ ఏం చెబితే అదే చేస్తానని సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌తో రితేశ్ చౌహాన్ భేటీ

**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహాన్ కలిశారు. వ్యవసాయ శాఖ పథకాలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు.

# ఉద్యోగాల పేరుతో టోకరా

- భార్యాభర్తల అరెస్ట్

**ఖమ్మం, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన భార్యభర్తలను పోలీసులు అరెస్టుచేశారు. సింగరేణి సీఐ తిరుపతి రెడ్డి, కారేపల్లి ఎస్సై రాజారామ్ కథనం ప్రకారం..ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండాకు చెందిన ప్రేమ్ కుమార్, ఇతడి భార్య శోభన కలిసి గేట్ పోలంపల్లికి చెందిన బానోత్ తులసీ రామ్, ఇతడి బంధువులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పారు. శోభన తాను కేటీపీఎస్?లో ఎంఎ÷–లాయ్?అని ఐడీ కార్డు చూపించి మోసం చేసింది. భార్యాభర్తలు కలిసి నకిలీ అపాయింట్?మెంట్?ఆర్డర్లు సృష్టించి నిరుద్యోగుల నుంచి రూ.1.87 కోట్లు కాజేశారు. చీటింగ్ తో వసూలు చేసిన డబ్బులను జల్సాలకు వాడుకున్నారు. ఎప్పుడూ రకరకాల కార్లలో తిరుగుతుంటాడని తెలిసింది. చాలామంది దగ్గర అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని తిప్పించుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తీసుకున్న డబ్బులతో కొన్న స్కూటీ, లాప్‌ట్యాప్, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాడిసన్ డ్రగ్స్ కేసు

**హైకోర్టులో క్రిష్ ముందస్తు బెయిల్ దాఖలు**

**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన రాడిసన్ డ్రగ్స్ కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ డ్రగ్స్ పార్టీలో టాలీవుడ్ సినీ డైరెక్టర్ జాగర్లమూడి క్రిష్ కూడా ఉన్నట్టు పోలీసులు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక క్రిష్ ను విచారించేందుకు పోలీసులు సిద్ధం అయ్యారు. క్రిష్ వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాల్సిందేనని పోలీసులు తెలిపారు. అయితే గచ్చిబౌలి పోలీసుల విచారణకు హాజరుకాకుండా హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు క్రిష్. ఇక ఈ పిటిషన్‌లో వివేకానంద ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో నన్ను నిందితుడిగా చేర్చారని క్రిష్ పేర్కొన్నాడు. నాకు డ్రగ్స్ పార్టీతో సంబంధమే లేదు. నేను డ్రగ్స్ తీసుకున్నాననడానికి ఆధారాలు లేవు. కావాలనే నన్ను ఈ కేసులో ఇరికించారు. ప్రస్తుతం తాను ముంబైలో ఉన్న కారణంగా పోలీసుల విచారణకు రాలేనని, మరో రెండు రోజుల సమయం కావాలని కోరారు. దీంతో ఈ ముందస్తు బెయిల్‌పై ప్రస్తుతం హైకోర్టులో విచారణ జరుగుతుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । మార్చి । 02 । 2024



# మేడిగడ్డ వద్ద బిఆర్ఎస్ వీరంగం






- అనుమతి లేకున్నా దూసుకుపోయిన కార్యకర్తలు
- పోలీసులను అడ్డుకునే యత్నం

**జయశంకర్ భూపాలపల్లి,మార్చి1(ఆర్ఎన్ఎ) :**

మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీను సందర్శించ డానికి బీఆర్ఎస్పార్టీ శుక్రవారం నాడు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు దగ్గరకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. అయితే ప్రాజెక్టు లోపలికి వెళ్లేందుకు పార్టీ శ్రేణులను పోలీసులు అనుమతించలేదు. దాంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. బ్యారేజీ మెయిన్ గేటు మూసి కార్యకర్తలను బ్రిడ్జి మీదకు పోలీసులు వెళ్లనివ్వలేదు. లోపలికి వెళ్లనివ్వాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కార్యకర్తలను సముదాయించడానికి ప్రయత్నం చేసిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు గేటును తోసుకొని మేడిగడ్డ బ్యారేజీపైకి గులాబీ పార్టీ కార్యకర్తలు. వెళ్లారు. తోపులాటలో ఓఎస్డీకి గాయాలు అయ్యాయి. తొక్కిసలాటలో కిందపడ్డ కార్యకర్తలు మహిళా కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ బ్యారేజీ పైకి బీఆర్ఎస్ కార్యకర్తలు పరిగెత్తారు. దాంతో ప్రాజెక్టు దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి సహా మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, కడియం శ్రీహరి సహా ఇతర ముఖ్య నేతలంతా ప్రాజెక్టును పరిశీలించారు. బ్యారేజీలోని కుంగిన ప్రాంతాన్ని విజిట్ చేశారు. అయితే, ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు భారీగా ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. దీంతో పోలీసులు గేట్లు మూసేసి వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. బ్యారేజ్ మెయిన్ గేట్ ను తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు యత్నించగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. చివరకు వారు గేట్లు తోసుకుంటూ లోపలికి చొచ్చుకొచ్చారు. మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్ట్ మొత్తం రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ దుష్ప్రచారం చేయడం సరి కాదని హితవు పలికారు. ప్రభుత్వానికి తమపై పగ, కోపం ఉంటే తీర్చుకోవాలని.. అంతే తప్ప రాష్ట్రం, రైతులపై చూపించొద్దంటూ వ్యాఖ్యానించారు. 1.6 కి.మీ బ్యారేజ్ లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండూ కొట్టుకుపోయాయని.. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజీలు వచ్చాయని గుర్తు చేశారు. వాటిపై తాము రాజకీయాలు చేయలేదని.. నిపుణుల సలహాలు తీసుకుని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అటు, మేడిగడ్డలో కుంగింది 2 పిల్లర్లు మాత్రమేనని.. వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లివ్వాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని పేర్కొన్నారు. కాగా, ఫిబ్రవరి 13న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సహా, మాజీ సీఎం కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. అయితే, ప్రభుత్వం దీనిపై తప్పుడు ప్రచారం చేస్తోందని.. ప్రజలకు నిజానిజాలు తెలియజేస్తామని బీఆర్ఎస్ నేతల బృందం చలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టును శుక్రవారం సందర్శించారు.

# రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు



- విద్యావిధానంపై కమిషన్ నిర్ణయం
- అఖిలపక్షంలో చర్చించి కౌలురైతులకు చేయూత
- పౌరసమాజం నేతలతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని... త్వరలోనే వీటిని ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... మన విద్యావిధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధర్నా చౌక్‌ను తెరిచామని అన్నారు. ప్రజా భవన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించామన్నారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నా మన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కుల, మత వివక్షను పూర్తిగా తొలగించాలన్నదే వీటి ఉద్దేశమని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నామని అన్నారు. పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అందరి సూచనలు , సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని యోచిస్తున్నామని వివరించారు. రైతు భరోసా అనేది పెట్టుబడి సాయమని.. భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని అన్నారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సహాయం చేయొచ్చని వివరించారు.

# 'మేడిగడ్డ'... బాగా మేశినవ్ బిడ్డా..!!

**ట్విట్టర్‌లో కాంగ్రెస్ పోస్ట్**

**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రాజెక్టుల విషయంలో అధికార కాంగ్రెస్?, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ట్విట్టర్ వేదికగా కల్వకుంట్ల కన్స్ట్రక్షన్స్ సమర్పించు 'మేడిగడ్డ' అనే టైటిల్ పెట్టి కేటీఆర్, కేసీఆర్ ఉన్న ఓ పోస్టర్ ను రిలీజ్ చేసింది. దీనికి'బాగా మేశినవ్ బిడ్డా..!!' అనే ట్యాగ్‌లైన్ ఇచ్చింది. 'మేత మేసిన మేడిపండ్లన్నీ మేడిగడ్డకు బయల్దేరినయ్..!! కాగ్‌కు ఏం తెలుసు కాకరకాయ. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులకేం తెలుసు అరటికాయ.. అన్ని బీఆర్ఎస్ బిల్డప్ బాబాయ్ లకే తెలుసు. అసలే వాళ్ళ నేత 80,000 పైగా పుస్తకాలు చదివిండాయె. ఇప్పుడు ఆ బ్రహ్మ జ్ఞానంతో ఇక్కడ బ్రహ్మాండం చెయ్యబోతున్నారు. ఆ బ్రహ్మాండమెందయ్య అంటే.. ఎక్కడో ఒక చోట కూల్ గా సెల్ఫీ తీసుకొని కూలలేదు, కుంగలేదు అంటే అయిపాయె. సిగ్గుండాలే బీఆర్ఎస్.. అదే ఉంటే అందరితో వచ్చేది. అది లేకనే ఇలా దొంగల్లా వచ్చింది.' అంటూ ట్విట్టర్‌లో టీపీసీసీ పోస్ట్ చేసింది.

# జుట్టు రాలడాన్ని తక్షణమే ఆపేసి సూపర్..?

జుట్టు రాలడాన్ని నిరోధించడానికి కొబ్బరి పాల రెమిడీ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరి పాలతో హెయిర్ మసాజ్ ఇంకా షాంపూ తర్వాత కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం ఈజీగా ఆగిపోతుంది. మనం కొబ్బరి పాలను సాధారణంగా ఆహారంలో ఉపయోగిస్తాం. ఈ కొబ్బరి పాలు సహజమైన మాయిశ్చరైజర్. బలహీనమైన జుట్టుకు అవసరమైన పోషణను అందించడానికి కొబ్బరి పాలను ఉపయోగిస్తే చాలా మంచిది. పొడిబారడం, చివర్లు చీలిపోవడం, చుండ్రు సమస్య నుంచి బయటపడేందుకు కూడా కొబ్బరి పాలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇక మన జుట్టుకు కొబ్బరి పాలను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీ జుట్టు కనుక వేగంగా రాలిపోతుంటే, కొబ్బరి పాలలో కొంచెం కర్పూరాన్ని కలిపి దాన్ని పేస్ట్ లా చేయండి. ఈ కొబ్బరి పాలు, కర్పూరం పేస్ట్ ను హెయిర్ ఆయిల్ లాగా తలకు బాగా పట్టించండి. దాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసిన తర్వాత, కాసేపు మసాజ్ చేయండి. 1 నుండి 2 గంటల తర్వాత తేలికపాటి ఇంకా నాణ్యమైన షాంపూతో తలస్నానం చేయండి. మీ జుట్టు బాగా పొడిగా ఉంటే, షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కండీషనర్‌కు బదులుగా కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయండి. ఆ జుట్టు పొడిగా మారినప్పుడు జుట్టు రాలే సమస్య వస్తుంది. మీరు షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కొబ్బరి పాలను అప్లై చేయడం వల్ల జుట్టు పొడిబారకుండా %శ్రీ% మెరుపు పుంజుకుంటుంది. ఈ కొబ్బరి పాలను మీ జుట్టుకు కనీసం వారానికి రెండు సార్లు రాయండి. కొబ్బరి పాలను జుట్టుకు పట్టించి తేలికగా కాసేపు మసాజ్ చేయండి. కొబ్బరి పాలను మీ జుట్టుకు పట్టించి 1 గంట సేపు అలాగే ఉంచండి. ఆ తరువాత షాంపూ చేయటం మంచిది. ఇక నెరిసిన జుట్టు సమస్యకు కూడా కొబ్బరి పాలు అప్లై చేయటం వల్ల చాలా మేలు జరుగుతుంది. కొబ్బరి పాలను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు బాగా పట్టించాలి.

# సునీత ముసుగు తొలగిపోయింది

- ఆమె ఎవరి మనిషో తేలిపోయింది
- వివేకా హత్య ఎప్పుడు జరిగిందో తెలియదా
- కౌంటర్ అటాక్ చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడని, మరి అలాంటప్పుడు ఈ కేసు కేసు గురించి సునీత ఆయన్ని ఎందుకు నిలదీయలేకపోయిందో చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సునీత చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వైఎస్సార్సీపీకి ఆనాడు పూర్తి మెజార్టీ ఉంది. విజయమ్మను ఓడించాలనుకుని వివేకాను దగ్గరకు తీసుకున్నారన్నారు. అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?.. చంద్రబాబు, బీటెక్ రవి కాదా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారని ప్రశ్నించారు. సునీత ఈ రోజు ముసుగు తీసేసింది. ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయిందన్నారు. ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికీ అర్థమవుతుంది. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావులా మారారని ఆరోపించారు. వివేకా హత్య జరిగింది చంద్రబాబు హయాంలోనే. నాలుగైదు రోజుల్లో తేలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు. మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా అని ప్రశ్నించారు. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకున్నారని.. ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. వివేకా కేసులో సునీత కుటుంబ సభ్యులపై కూడా అనుమానాలు ఉన్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుందని స్పష్టం చేసారు. బీజేపీతో కలిసిపోయినట్లు చంద్రబాబు చెప్తున్నారని.. బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చంద్రబాబు ఎదురుచూస్తున్నారని అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. టీడీపీ ఎన్డీయేలో కలిస్తే మంచిదే కదా .. ఇప్పటికైనా ముసుగులు అన్ని తొలగిపోతాయన్నారు. విజన్ పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఎవరి కోసం పని చేస్తున్నారని ప్రస్నించారు. 24 సీట్లను పవన్ 240 సీట్లు అనుకుంటున్నట్టున్నాడు. తాడేపల్లి గూడెం సభ అట్టర్ ఎ÷-లాప్. తొలి సమావేశం తోనే టీడీపీ, జనసేన పొత్తు ఫెయిల్ అని తేలిపోయింది. కాపు నాయకులకే అర్థమైపోయింది పవన్ అందరిని మోసం చేశాడని. పోటీకి అభ్యర్థులు లేని పవన్ కల్యాణ్ ఎవరిని అధఃపాతాళానికి తొక్కుతాడు?. పదేళ్ల కిందట పార్టీ పెట్టిన పవన్ అసలేం సాధించారు అని ప్రశ్నించారు.వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గుండాలు, స్మగ్లర్లు అయితే.. ఇక్కడి నుంచి వెళ్లిన వాళ్ళని చంద్రబాబు తన పార్టీలోకి ఎందుకు తీసుకుంటున్నారు?.' అని సజ్జల ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయాలంటే సీరియస్ గా రాజకీయ పార్టీని పెట్టాలన్నారు. 175 నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి కూడా పవన్ ముందుకు రావడం లేదని.. కాపు ఓట్ల కోసం చంద్రబాబు పవన్ ఇమేజ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు పెట్టుకున్న ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ పవన్ కళ్యాణ్ అన్నారు.

# బిఆర్ఎస్‌కు.. మరో ఎంపి షాక్

**బిజెపిలో చేరిన జహీరాబాద్ ఎంపి పాటిల్**

**న్యూఢిల్లీ, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా చేశారు. ఇప్పటికే నాగర్ కర్నూలు ఎంపి రాములు బిజెపిలో చేరారు. తాజాగా మరో ఎంపి చేరారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు. ఆయన బీజేపీలో చేరడంతో సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు పాటిల్ ఎంపీగా గెలుపొందారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ హై కమాండ్‌పై బీబీపాటిల్ అసంతృప్తితో ఉన్నారు. కేసీఆర్ తీరుపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాషాయ పార్టీలో చేరితేనే తనకు రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని భావించిన బీబీపాటిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా.. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంపై ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్(ఓఖ ఒజీలీపజీని) స్పందించారు. బీబీ పాటిల్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని లక్ష్మణ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మోడల్ నచ్చి నేతలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి రోజుకో వికెట్ కోల్పోతుందని చెప్పారు. ఆ పార్టీ రెక్కలు తెగిన పక్షిలా తయారైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బయటకు కత్తులు దుస్తున్నట్లు నటిస్తూ బీజేపీ బలోపేతన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీజేపీ బలోపేతన్ని అడ్డుకోలేవని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మేడిగడ్డలో చిన్న సమస్య ఏర్పడింది

- భూతద్దంలో చూపి రాజకీయం చేస్తున్నారు
- రాజకయిూంగా మాపై కక్ష తీర్చుకోండి
- రైతులను మాత్రం కాపాడండి: కెటిఆర్

**మహదేవ్‌పూర్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను శుక్రవారం భారాస నేతల బృందం పరిశీలించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు, రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ అధికార పార్టీ దుష్ప్రచారం చేయడం సరికాదు. పగ, కోపం ఉంటే రాజకీయంగా మాపీ తీర్చుకోండి. రైతులు, రాష్ట్రంపై వద్దని కెటిఆర్ అన్నారు. 1.6కి.మీ బ్యారేజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నట్లుగా అధికార పార్టీ నేతలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. వాటిపై మేం రాజకీయాలు చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకొని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాంమని కెటిఆర్ తెలిపారు. రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలి. కానీ రైతుల పొలాలను ఎండబెట్టకూడదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమే. ఇది కాకుండా సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు, పంప్ హౌస్‌లు, అండర్ గ్రౌండ్ టన్నెళ్లు, రిజర్వాయర్లు, ఓపెన్ కెనాళ్లతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సిస్టమ్ అభివృద్ధి చేసి ఉన్నదని తెలిపారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్బుద్ధితో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తాం.. ఇంటికో వంద మందిని జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీనిని రిపేర్ చేయించుకుంటాం. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దు.. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోవడంతో రైతులు అవస్థపడుతున్నారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. నీటి లభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్‌ను నిర్మించామని తెలిపారు. తుమ్మిడిహట్టిని వదిలిపెట్టింది అందుకే. ప్రాజెక్టు అంతిమలక్ష్యం రైతులకు సాగునీరు అందించడమే.




2007లో తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. నాడు కేంద్రంలో, రాష్ట్రంలో, పక్కన ఉన్న మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. కానీ నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను మహారాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తిరస్కరించిందని గుర్తు చేశారు. 2007 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అనుమతి తీసుకోలేదు. అప్పుడు మంత్రిగా ఉన్న ఉత్తమ్ ఇప్పుడు కేసీఆర్ తుమ్మిడిహట్టి వద్ద కట్టాల్సి ఉండె అని మాట్లాడడం అత్యంత చెత్తగా, జుగుప్సాకరంగా ఉందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అటు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, ఇటు కేంద్రాన్ని ఒప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలతో పాటు రైతులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాంగ్రెస్ మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం దశాబ్దాల పాటు సాగదీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని జీర్ణించుకోలేక లేని అభాండాలని వేసి రాజకీయ లబ్ది కొరకు సత్య దూరం మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అనవసర పంతాలకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రయత్నం చేస్తుంది అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చారు. 24 గంటల ఉచిత కరెంట్ అందించారు. పంట పెట్టుబడి కూడా సాయం చేశారు. పండిన పంటను కొనుగోలు చేసి రైతుల ముఖాల్లో కేసీఆర్ సంతోషం చూశారని నిరంజన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ రైతులకు కరెంట్ కటకట, నీటికి కటకట, రైతుబంధుకు కటకట ఏర్పడింది. మూడెకరాల వరకు రైతుబంధు ఇచ్చేందుకు మూడు నెలల సమయం తీసుకున్నారు. కాంగ్రెస్ వచ్చాక ఏర్పడిన దుర్భర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు గమనించాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.

# దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు



**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి..మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్ లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**న్యూఢిల్లీ, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ సీబీఐ కేసులో అప్రూవర్ గా మారారు. ఈడీ కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ అప్రూవర్ గా మారగా తాజాగా సీబీఐ కేసులోనూ అప్రూవర్ గా మారడానికి రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలకంగా వ్యవహరించిన దినేశ్ అరోరా, శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే అప్రూవర్లుగా మారగా తాజాగా మాగుంట రాఘవ సైతం అప్రూవర్ గా మారడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో రాఘవులు అప్రూవర్ గా మారడం సంచలనంగా మారింది. ఢిల్లీ ఈ కుంభకోణంలో మాగుంట పాత్ర ఉన్నట్లు ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లు, పలువురి రిమాండ్ అప్లికేషన్లలో ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలకు రూ.100 కోట్ల మేర సౌత్ గ్రూపు ముడుపులు చెల్లించినట్లు ఈడీ ఆరోపి స్తోంది. ఈ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, కవిత, అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెబుతోంది. సమీర్ మహేంద్రుకు చెందిన ఇండోస్పిరిట్స్ కంపెనీలో రాఘవ్‌కు 32.5 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ గుర్తించింది. మద్యం విధానం రూపకల్పనలో భాగంగా జరిగిన పలు సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కూడా సమావేశాలు జరిగాయని, వాటికి అరుణ్ పి÷–లై, కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు హాజరైనట్లు పేర్కొంది. ఆయన నివాసంలో ఈడీ, సీబీఐ సోదాలు కూడా నిర్వహించాయి. ఆయా హోటళ్లలో జరిగిన సమావేశాలు, రూపకల్పనలో భాగస్వామ్యం, సౌత్ గ్రూపు వ్యవహారాలు, ఇతర నిందితులతో సంబంధాలు, ముడుపుల చెల్లింపు, నగదు లావాదేవీలపై ఈడీ ప్రశ్నించింది. గతంలో చాలా కాలం పాటు ఈడీ కేసులో జైల్లో ఉన్నారు మాగుంట రాఘవ్ రెడ్డి. మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైఎస్ జగన్ టిక్కెట్ నిరాకరించడం.. పార్టీ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడంతో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాగుంట రాఘవరెడ్డి ఈ సారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన చెబుతున్నారు. అయితే ఇంత వరకూ చంద్రబాబునాయుడ్ని కలవలేదు.

# టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు

## అణచివేతే లక్ష్యంగా వేధింపులు

## గవర్నర్‌కు చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ వైసీపీ.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. వైసిపి అధికార దుర్వినియోగంపై లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్ఆర్డీఆర్ఐ దుర్వినియోగాన్ని లేఖలో తెలిపారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఏపీఎస్ఆర్డీఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను టా÷–గ్గ్÷ట్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను కేసులో ఇరికించి అరెస్టు చేశారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అయినా ఏపీఎస్ఆర్డీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోంది. కేవలం టీడీపీ నేతలను వేధించడమే ఏపీఎస్ఆర్డీఆర్ఐ పనా?.. ఏపీఎస్ఆర్డీఆర్ఐ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదు చేసిందని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలపై కేసులు పెట్టి వేధిస్తోంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఏపీఎస్డీఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే కుట్ర చేస్తోంది. వారి వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో టీడీపీ నేతలను టా÷–గ్గ్÷ట్ చేసి వేధిస్తున్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. అధికారం దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యను నిలువరించాలని కోరుతున్నాని గవర్నర్‌కు రాసిన లేఖలో కోరారు.

# రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకే వెన్నుపోటు

- కృష్ణాజలాలు సీమకు తరలించినా పట్టని కెసిఆర్
- కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి ఘాటు విమర్శలు

**మహబూబ్‌నగర్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను తీవ్ర అన్యాయం చేశారని, కృష్ణాజలాలను ఆంధ్ర పాలకులు దోచుకుపోతుంటే దద్దమ్మలా కేసీఆర్ చూస్తుండిపోయారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి విమర్శించారు. అధికారంలో ఉండగా ఒకనీతి, ఇప్పుడో నీతి అనుసరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణ బేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు ఆంధ్ర నాయకులు తీసుకుపోతున్నా కేసీఆర్ అడ్డుపడలేదని ఆరోపించారు. మూడేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, తొమ్మిదేళ్లయినా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు పొడవునా నాసిరకం పనులు జరుగుతున్నాయని, కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించారని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన వాటాపై పోరాటం చేయలేదన్నారు. నాడు కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 299 టీఎంసీలకు బదులుగా 577 టీఎంసీల వాటా వచ్చేదన్నారు. కేసీఆర్ డిజైన్ చేసిన కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని, దక్షిణ తెలంగాణను మోసం చేశారని వంశీచంద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల ఆరున పాలమూరుకు రానున్నారు.. జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అధికారికంగా ప్రకటన ఇంకా రాకపోయినా పార్టీశ్రేణులు మాత్రం దాదాపుగా ఖరారు అయినట్లుగానే చెబుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక ఉన్నందున ముఖ్యమంత్రి భారీ సభ నిర్వహించాలని నిర్ణయించిన ట్లు తెలిసింది. అదేరోజు ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు పెద్దఎత్తున సీఎం సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం పర్యటన నేపథ్యంలో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. సభ నిర్వహించే స్థలం ఫైనల్ అయితే బందోబస్తు పరంగా చర్యలు తీసుకోకున్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । మార్చి । 02 । 2024

జనరల్ న్యూస్ 05

# 6న నంద్యాలకు చంద్రబాబు రాక




- చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేద్దాం

**నంద్యాల, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల పట్టణంలో ఈనెల 6 వ తేదీన రాష్ట్ర పర్యటనలో భాగంగా నారా చంద్రబాబునాయుడు 6వ తేదీ నంద్యాలకు విచ్చేస్తున్నారని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేసే దిశగా నంద్యాలలో రాణి మహారాణి థియేటర్ వెనక ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలియజేశారు. అంతేకాకుండా నంద్యాల ఎమ్మెల్యే టికెట్ ఎన్ఎండి ఫరూక్ కి కేటాయించిన తర్వాత మొదటిసారిగా నంద్యాలకు వస్తున్న తరుణంలో ఈ సభను విజయవంతం చేయాలని ఎన్ఎండి ఫరూక్ తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, ప్రజలను కోరారు.

## ప్రభుత్వ ఏజెంట్ల వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారి

- సుధాకర్ రెడ్డి వైఖరిపై సిపిఐ హెచ్చరిక

**నంద్యాల, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్) :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బనగానపల్లె పర్యటన సందర్భంగా నంద్యాలలో విద్యాలయాలను ఆదివా రము తెరిపించి సోమ వారం సెలవు ప్రకటిం చలని జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రంలో సెలవు దినాలైనా ఆదివారం రోజు ఏ స్కూల్, ఏ ఆఫీసులో తెరవడం లేదు కానీ నంద్యాల డీఈవో సుధాకర్ రెడ్డి ఒక కొత్త వరువడిని తెచ్చేందుకు పాఠశాలలో ఉన్న బస్సుల కోసం ఆదివారాలు పాఠశాలలు తెరిపించి సోమవారము సెలవు ప్రకటించమని ప్రకటన జారీ చేయడం ఆ బస్సులలో బనగానపల్లిలో జరుగుతున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు జనాలను తరలించేందుకు ఇలాంటి దౌర్భాగ్యపు పనులు చేసేందుకు విద్యాధికారి సుధాకర్ రెడ్డి తన ఉద్యోగం మానుకొని వైసిపి కండువా కప్పుకొని తిరగాలని తెలిపారు. డీఈఓ సుధాకర్రెడ్డి జారీ చేసిన జీవోను ఉపసంహరించుకొని యధావిధిగా పాఠశాలను ఆదివారము సెలవు దినాన్ని యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో సిపిఐ ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు సంసిద్ధంగా ఉన్నామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.

## డోన్ పట్టణంలో బిజెపి ప్రజా పోరు యాత్ర

**డోన్, ఫిబ్రవరి 29 (పీపుల్స్ మోటివేషన్) :**



భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, ప్రజా పోరు యాత్ర రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు బిజెపి డోన్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ప్రజా పోరు యాత్ర కన్వీనర్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో 29-02-2024వ తేదీన బేతంచెర్ల మండలం బేతంచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్ పాత బస్టాండ్ సర్కిల్, పోలీస్ స్టేషన్ సర్కిల్,హాస్పిటల్ సర్కిల్, కొత్త బస్టాండ్ సర్కిల్, అమ్మవారి శాల సర్కిల్ మరియు గోర్లగుట్ట గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ, 2047 సంవత్సరం నాటికి భారతదేశం ను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశం గా తీర్చిదిద్దడం కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి కేంద్రంలోను, రాష్ట్రంలోను భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ,ప్రజా పోరు యాత్ర కో కన్వీనర్ ఒంటెద్దు బండి కిరణ్, రూరల్ మండల అధ్యక్షులు, ప్రజా పోరు యాత్ర కో కన్వీనర్ న్యాయవాది బొంకూరి రవికుమార్, ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బోయ బాలకృష్ణ, బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున, బేతంచెర్ల మండల అధ్యక్షులు డి.ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము మద్దయ్య మరియు మహాలక్ష్మి, సుబ్బమ్మ, ఇతర స్థానిక నాయకులు గుర్రప్ప, రాజు, డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి వీరన్న, బిజెపి డోన్ మండల నాయకులు శ్రీకాంత్ నాయుడు, స్థానిక నాయకులు రవిశంకర్ నాయుడు, మహాలక్ష్మి, రాజ్ కుమార్, సూర్య తేజ, మణికంఠ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది.

## అహోబిలేసుని సన్నిధిలో రాయల్ కాప్స్ సభ్యులు



- అహోబిలంలో అంగరంగ వైభవంగా స్వాతి వేడుకలు
- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..

**ఆళ్లగడ్డ, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్) :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శుక్రవారం లక్ష్మీ నరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలతో పాటు నవ నరసింహ క్షేత్రాలలో భక్తులు పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలోని ప్రహ్లాద వరదస్వామి, ఎగువ అహోబిలంలోని జ్వాల నరసింహ స్వామి సన్నిధిలో వేద పండితులు స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలోని ప్రహ్లాద వరద స్వామి ఆలయంలో స్వాతి సందర్భంగా సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

**స్వామివారికి విశేష పూజలు..**

స్వాతి సందర్భంగా నవ నారసింహ క్షేత్రాల ను రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, ఏపీ, తెలంగాణ యూత్ పొలిటికల్ ప్రెసిడెంట్, జర్నలిస్టు అంగం శివ రాయల్,మనోజ్,రాహుల్, మాజీ సర్పంచ్ చౌటపల్లి పాములేటి, మనోజ్, తదితరులు స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామీ వారి ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామీ వారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



## పతాంజలి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ప్రారంభం

- రైతులకు అవగాహన సదస్సు





**బేతంచర్ల, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ పతంజలి ఫుడ్ లిమిటెడ్ నంద్యాల జిల్లా ఉద్య నశాఖల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బుగ్గన పార్థసారథి రెడ్డి అనే రైతు ఎనిమిది ఎకరాల పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పతాంజలి ఫుడ్ ఫుడ్ లిమిటెడ్ అధికారులు రమణ,కృష్ణయ్య, రామకృష్ణారావు, శ్రీధర్, హరినాథ్ రెడ్డి,వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట యొక్క ఆవశ్యకత పంట సాగుపై పతాంజలి ఫుడ్ లిమిటెడ్ వారు ఉద్యాన శాఖ వారు రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీల గురించి దిగబడి వచ్చే విధానం అమ్ముకునే విధానం గురించి మొక్కలకి ఇవ్వాల్సిన పోషకాల గురించి పంటలు కోసే విధంగా పంటలకు వాడే పరికరాల గురించి ఆయిల్ ఫామ్ పంటలో అంతర్గత పంట కూడా వేసుకోవచ్చు అని అలాగే రైతులందరూ ఈ పంటను వేసుకొని రైతులు లాభసాటిగా ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏవో కిరణ్ కుమార్,మేనేజర్ మహదేవయ్య, హార్టికల్చర్ అధికారి రఘువరన్,సూర్య తేజ మౌనిక,అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 14న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ అధికారుల రాక



**పత్తికొండ, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్) :**

యుజీసి న్యాక్ అధికారులు ఈనెల 14వ తేదీ పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో పూర్వ విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కర్నూలు జిల్లాలో వెనుకబడిన పత్తికొండలో 1988వ సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటయిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు రోజురోజుకు కళాశాల అభివృద్ధి చెందుతూ వస్తుందని వివరించారు. ఈ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరింత అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులతో మాట్లాడేందుకు ఈనెల 14వ తేదీన యుజిసి ర్యాంక్ అధికారులు వస్తున్నారని తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థులతో న్యాక్ అధికారులు సమావేశం నిర్వహించేందుకు అధ్యాపక బృందం మరియు పూర్వ విద్యార్థులతో ఇప్పటికే పలు సమావేశాలు ఏర్పాటు చేశామని వివరించారు. కళాశాల పూర్వ విద్యార్థులతో పలు సలహాలు సూచనలు తీసుకునేందుకు ఈనెల 5 లేదా 6 వ తేదీలలో మరొకసారి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 1988 నుండి 2023 సంవత్సరం వరకు కళాశాలలో చదివిన ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి కూడా ఈనెల 14న నిర్వహించే న్యాక్ అధికారుల సమావేశానికి తప్పక హాజరై మన కళాశాల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థులు మాట్లాడారు. సమావేశంలో కళాశాల న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ పవన్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ హనుమంతురెడ్డి, డాక్టర్ రామకృష్ణ, వీరాంజనేయులు, రామంజి, శ్రీనివాసులు, రంగస్వామి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బాలికల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం



**నంద్యాలజిల్లా/ రుద్రవరం, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్) :**

బాలికల సంక్షేమే ప్రభుత్వాల ద్యేయమని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం రుద్రవరం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్య ఉన్నతి బాలికల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు ఇబ్బందులను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. మహిళా పోలీస్ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పించి లింగవివక్షత గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికిమహిళా పోలీస్ సామక్క ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# సమస్యలు పరిష్కరిస్తాం : కమిషనర్ జయరాం



**డోన్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

పట్టణంలోని 17వ వార్డ్ త్రివర్ణ కాలనీ నందు గౌరవ నీయులైన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ ఆదేశాల మేరకు ప్రతి రోజు ఒక వార్డ్ సందర్శన లో భాగంగా మున్సిపల్ కమీషనర్ జయరాం త్రివర్ణ కాలనీ 17 వార్డ్ కౌన్సిలర్ నాగేంద్ర మూర్తి తో కలిసి వార్డ్లో మున్సిపాలిటీకి సంబంధించిన సమస్యలను తిరిగి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెయింటర్ మాబు, మరియు రమణ మూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రజలతో సమస్యల గురించి అడగడం జరిగింది. మీకు ఎటువంటి ఇబ్బందికర సమస్యలు ఉంటే వెంటనే మున్సిపాలిటీ కార్యాలయంలో తెలియజేస్తే, మీకు కలిగిన సమస్యను పరిష్కరించే దిశలో ఏర్పాట్లు చేస్తామని కమిషనర్ జయరాం తెలియజేశారు.


# బండ లాగుడు పోటీల్లో విజేత యుఎస్ఆర్ బుల్స్



**దేవనకొండ, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్):**

మండల పరిధిలోని కొత్తపేట శుక్రవారం నిర్వహించిన అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో ఒంగోలు జిల్లాకు చెందిన గంగన్న పాలెం గ్రామానికి చెందిన యు.ఎస్.ఆర్ బుల్స్ వృషబాలు విజేతగా నిలిచాయి. రెండవ విజేతగా నాగర్ కర్నూల్ జిల్లా రాయవరం అనన్య రెడ్డి వృషభలు, మూడవ విజేతగా నంద్యాల జిల్లా పగిడియాల గ్రామానికి చెందిన కో రల గిరిజ, నాలుగవ విజేతగా కర్నూలు జిల్లా యనగండ్ల గ్రామానికి చెందిన జానకి రాముడు వృషబాలు, ఐదో విజేతగా డీజే బుల్స్, కౌశిక్ కుమార్ పుచ్చకాయల మడ వృషబాలు, ఆరో విజేత పులికొండ గ్రామానికి చెందిన రంగస్వామి వృషభలు, గార్లపాడు, కులుమాల గ్రామానికి చెందిన రామాంజనేయులు వృషభలు, ఏడో విజేత సి.బెళగల్ మండలం ఎనగండ్ల గ్రామానికి చెందిన వేణుగోపాల వృషబాలు నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు, బహుమతి దాతలు ఖాదర్బాషా, మస్తాన్వలి, తిక్కయ్య , వెంకప్ప గౌడ్, వాలంటీర్స్, రంగముని, మహబూబ్ బాషా, మస్తాన్వలి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారుడు బాబు, నిర్వాహకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన






**నర్సంపేట, మార్చి 01 (పీపుల్స్ మోటివేషన్) :**

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 'సూర్యోదయ్' ఈ పథకాన్ని నర్సంపేటలోని తపాల కార్యాలయం ద్వారా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ తెలిపారు. పెరిగిన విద్యుత్ ఖర్చులు తగ్గించుకోలేక, బిల్లులు కట్టలేక సతమతమవుతున్న వారికి సౌర విద్యుత్ ఖచ్చితంగా ఓ చక్కని అవకాశం. అయితే సౌర విద్యుత్ పలకాలు, మెకాజనిజం ఏర్పాటు చేసుకోవాలంటే మాత్రం తడిసిమోపెడవుతుంది. కేంద్రం సబ్సిడీ ఇచ్చినా కూడా.. ఆ ధరను తట్టుకోలేక జనం సాంప్రదాయ విద్యుత్ సరఫరాపై ఆధారపడుతున్నారు. కేంద్రం ఎంతగా ప్రచారం చేసినా, జనం మాత్రం సౌర విద్యుత్‌వైపు చూడడం లేదు. అయితే ఇప్పుడా పరిస్థితి నుంచి జనాన్ని బయటకు తెచ్చేందుకు కేంద్రం ఓ చక్కటి ప్లాన్ చేసింది.ప్రజలకు రుణ భారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టమ్‌ను అందజేసేందుకు ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది.

**భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ..**

దేశంలోని కోటి ఇళ్లలో ఉచితంగా వెలుగులు నింపాలనే ఉద్దేశంతో రూ.75 వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే పీఎం సూర్య ఘర్ యోజనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ పొందనున్నారు. ఈ పథకం పొందేందుకు నర్సంపేట లోని తపాల కేంద్రం ద్వారా అప్లై చేసుకోవాలి అన్నారు

1.ఫోన్ నెంబరు 2.కరెంట్ బిల్లు తప్పనిసరి ఆని ఈ పథకంలో భాగంగా అర్హులైన వారికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ పథకం కింద దేశంలోని కోటి కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ఈ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించి రూ.75 వేల కోట్లతో కేబినెట్ తాజాగా గురువారం ఆమోదం కల్పించింది. ఈ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే కుటుంబాలకు రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందించనుంది. నర్సంపేటలోని ఈ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ బిజెపి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్ బూత్ అధ్యక్షులు రమేష్ పాండే చెను నరేష్ శక్తి కేంద్ర ఇన్చార్జి ఠాకూర్ శివాంజనేయ సింగ్ మరియు తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

**మంత్రి ఉత్తమ్ కుమార్ ఆగ్రహం**

**హైదరాబాద్, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమిషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయసలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# ప్రత్యేకహోదాపై జెడి పోరుబాట

**చలో సెక్రటేరియట్‌ను అడ్డుకున్న పోలీసులు**

**అమరావతి, మార్చి 01(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం జై భారత్ నేషనల్ పార్టీ పోరుబాట పట్టింది. ఏపీకి ప్రత్యేక హోదా కోసం అఖిలపక్షం వేయాలని, ఢిల్లీ తీసుకెళ్లాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేసింది. సీఎం జగన్ ఇంటిని ముట్టడించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ, ప్రత్యేక హోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ ప్రయత్నించారు. జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జేడీ అనుచరులు, పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ తర్వాత జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జగన్‌కు జేడీ లక్ష్మీనారాయణ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జేడీ లక్ష్మీనారాయణను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతుందని, ఇప్పటివరకు హోదా సాధించలేదని జేడీ లక్ష్మీనారాయణ మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా సాధించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని విరుచుకుపడ్డారు. హోదా కోసం అఖిలపక్షం వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని జేడీ లక్ష్మీనారాయణ కోరారు. టీడీపీ, జనసేన, కమ్యూనిస్టులు అందరం కలిసి ఢిల్లీ వెళదామని, ఏపీకి హోదా కావాలని తాను ప్రధాని మోదీని అడుగుతానని జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు.

# డోన్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆశీర్వదించండి : కోట్ల

- **కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన టిడిపి, జనసేన కార్యకర్తలు డోన్ పట్టణంలో బాణ సంచాతో భారీ ర్యాలీ**



**డోన్, మార్చ్ 01 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి నియమించిన సంగతి తెలిసిందే!! శుక్రవారం శుభసూచికంగా ఉద్దేశించి పట్టణంలోని అమ్మ హెూటల్ సర్కిల్ నుండి పాత బస్టాండ్ మధు ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగసభలో టిడిపి నాయకులు కేఈ కృష్ణమూర్తి, కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ, కేఈ ప్రభాకర్, లు మాట్లాడుతూ సభలో పాల్గొన్న డోన్ నియోజకవర్గం మరియు జిల్లా నలుమూలల నుంచి వేల సంఖ్యలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లకు, జనసేన సైనికులు గతంలో ఎన్నో ఏళ్లుగా కె.ఈ, కోట్ల, కుటుంబాలు డోన్ నియోజకవర్గం లో ఎంతో అభివృద్ధిగా తీర్చిదిద్దారని, ఈ ఐదు సంవత్సరాలలో పాలించిన డోన్ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కేఈ కోట్ల కుటుంబాలు అభివృద్ధి అనేది ఏమి చేయలేదని చెప్పుకుంటున్నాడని, మేము చేసిన అభివృద్ధి అనేది డోన్ నియోజకవర్గం ప్రజలను ఎవరిని అడిగిన చెబుతారని మేము చేసిన అభివృద్ధి పై గోడలు కట్టి నేను అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న ఈ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన కి రాబోవు ఎన్నికల్లో కేఈ, కోట్ల, అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరూ విభేదాలన్నీ పక్కనపెట్టి రాబోవు ఎన్నికల్లో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలో కూడా నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. ఈ బహిరంగ సభకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం మాజీ ఎమ్మెల్యే తిక్కరెడ్డి, కోట్ల రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వర యాదవ్, డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.యి.కేసన్న గౌడ్, మాజీ రాష్ట్ర పట్టణ అధ్యక్షులు ఫణిరాజ్, నంద్యాల జిల్లా పార్లమెంట్ అభ్యర్థి ఏవి సుబ్బారెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, చిన్న మల్కాపురం బాలుడు, గుటుపల్లి ముల్ల ,బేతంచర్ల మండల అధ్యక్షుడు ఎల్ల నాగయ్య, బేతంచర్ల తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి బుగ్గన లక్ష్మీ ప్రసన్న, నంద్యాల జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు రాఘవేందర్ రెడ్డి,డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలం భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు యాదవ్, మర్రి రమన, ఓబులాపురం శేషిరెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రోగనిరోధకశక్తిని పెంచే బూస్టర్.!

చలికాలంలో మొదలయిందంటే చాలు ఎన్నో రకాల రోగాలు గడప దగ్గర కాచుకొని ఉంటాయానడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.మరీ ముఖ్యంగా బ్యాక్టీరియల్ మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్ లు ఎక్కువగా ఉంటాయి.వాటి నుండి మన శరీరాన్ని పోలీసుల్లా రక్షించే రోగనిరోధక శక్తి వ్యవస్థ బలంగా ఉండటం చాలా ముఖ్యం.అటువంటి రోగనిరోధక శక్తికి బూస్టర్ లాగా పని చేసే కొన్ని రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన హల్వా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.అంతే కాక చలికాలంలో జీర్ణ శక్తి కూడా మందంగిస్తుంది.ఈ హల్వా తినడంతో జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది.అటువంటి హల్వాకు కావాల్సిన పదార్థాలేంటో,అది ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం పదండీ.. ఈ హల్వాకు కావాల్సిన పదార్థాలు చాలా తక్కువ.కానీ ఫలితం మాత్రం చాలా గొప్పగా ఉంటుంది.వీటిలో ముఖ్యంగా అల్లం 100గ్రామ్స్,బెల్లం అరకేజి,ఇలాచి 5 తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందం పాటి బాండీ తీసుకుని,స్టవ్ మీద పెట్టి బెల్లం, గ్లాస్ నీళ్ళు వేసి బాగా పాకం వచ్చేలా చేసుకోవాలి.కొంచెం తీగ పాకం వస్తున్నప్పుడే 100 గ్రామ్స్ అల్లంని తురిమి,అందులో వేసి బాగా ఉడికించాలి.ఇది బాగా దగ్గర పడుతూన్నపుడే ఇలాచి పౌడర్ని వేసి పక్కన పెట్టుకోవాలి.ఇది బాగా చల్లారిన తర్వాత ఒక గాజు గ్లాసులు నిల్వ ఉంచుకుంటే ఎన్ని రోజులైనా నిల్వ ఉంటుంది. ఈ హల్వా ముక్కలను రోజు ఉదయాన్నే తీసుకోవాలి. వీటిని తీసుకునేటప్పుడు కొంచెం తులసి నీళ్లు వేసి తీసుకోవడం చాలా ఉత్తమం.దీనివల్ల కూడా రోగనిరోధక శక్తి బలపడుతుంది.బెల్లం మధుమేహానికి గురిచేస్తుంది అనుకునేవారు బెల్లం ప్లేస్ లో పటిక బెల్లం కానీ,తాటి బెల్లం వాడడం ఉత్తమం. చలికాలంలో ఎక్కువగా పిల్లలే అధిక రోగాలకు గురవుతుంటారు.వారికి కూడా ఈ హల్వా ముక్కలను రోజుకు ఒకటి ఇవ్వడం చాలా ముఖ్యం.ఇది ఘాటుతో తినలేక పోతూ ఉంటే వాటిపై తేనె వేసి ఇవ్వడంతో వారు ఇష్టంగా తింటారు.అంతేకాక రోగనిరోధకశక్తిని మరింత బలపరుచుకోవాలి అంటే విటమిన్ సి అధికంగా ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ఉత్తమం.



# ఇవి తిన్నారంటే గుండె జబ్బులు రావు?



జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, కొవ్వు ఉండే పదార్థాలను తీసుకోవడం ఇంకా వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. అసలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యల బారిన పడుతున్నారు. కొందరు గుండె సమస్యల కారణంగా తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. అయితే శరీర ఆరోగ్యం చక్కగా ఉండాలన్నా ఇంకా గుండె సమస్యలు మన దరి చేరకుండా ఉండాలన్నా మనం మన ఆహారపు అలవాట్లల్లో ఖచ్చితంగా చాలా మార్పులు చేసుకోవాలి. ఇక గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే ముఖ్యంగా జంక్ ఫుడ్ కు, తీపి పదార్థాలకు, నూనెలో వేయించిన పదార్థాలకు చాలా దూరంగా ఉండాలి.కొవ్వు కలిగిన పదార్థాలకు బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది ప్రోటీన్ అనేది మాంసాహారంలో ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. కానీ మాంసాహారాన్ని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తరుచూ మాంసాహారాన్ని తినడం వల్ల గుండె సమస్యలు అధికమవ్వడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి మాంసాహారానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవాలి. పల్లీలు, రాజ్మా ఇంకా సోయాచిక్కుళ్లు వంటి ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలను తినడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొవ్వు నిల్వలు తగ్గుతాయి. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే శరీరంలో ఎక్కువగా ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవడానికి చాలా మంది కూడా అన్నాన్ని తీసుకోవడం మానేస్తున్నారు. అయితే అన్నానికి బదులుగా అంతే శక్తిని ఇచ్చే ఇతర ఆహారాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విధంగా అన్నానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు కూడా దరి చేరకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# జున్నుతో లెక్కలేనన్ని ప్రయోజనాలు?

మనకు పాల నుంచి తయారయ్యే రుచికరమైన పదార్థాల్లో జున్ను కూడా ఒకటి. జున్ను రుచి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనిని అందరూ చాలా ఇష్టంగా తింటారు.ఆవు లేదా గేదె దూడలను జన్మించినప్పుడు వచ్చే పాలతో ఈ జున్నును తయారు చేస్తారు. బెల్లం లేదా పంచదార, యాలకుల పొడి ఇంకా మిరియాల పొడి వేసి ఈ జున్నును తయారు చేస్తూ ఉంటారు. జున్నును తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. జున్నులో కూడా దాదాపు పాలల్లో ఉండే పోషకాలు అన్ని ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత క్యాల్షియం ఇంకా విటమిన్ డి లభిస్తుంది. అందువల్ల ఎముకలు, దంతాలు ధృడంగా, ఆరోగ్యంగా మారతాయి. ఇంకా కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. జున్నును తీసుకోవడం వల్ల జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. అలాగే మలబద్ధకం సమస్య కూడా ఈజీగా తగ్గుతుంది.జున్నులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జున్నును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. మన శరీరం బలంగా తయారవుతుంది. ఇంకా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.అలాగే ఇన్ఫెక్షన్స్ మన దరి చేరకుండా ఉంటాయి. మన శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో జున్ను బాగా సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం రోజంతా చాలా ఉత్సాహంగా పని చేసుకోవచ్చు. అలాగే నీరసం, బలహీనత వంటివి మన దరి చేరకుండా ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. అలాగే వృద్ధాప్య ఛాయలు మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా మన చర్మం పొడిబారకుండా అందంగా ఉంటుంది. ఈ విధంగా జున్ను మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో షాపుల్లో కూడా జున్ను పొడి లభిస్తుంది.



కల్తీ చేసిన జున్ను పొడిని మార్కెట్ లో అమ్ముతున్నారు. అయితే ఇలా కల్తీ జున్ను పొడితో జున్ను తయారు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలగకపోగా మనం అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కొత్తిమీర జ్యూస్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?

కొత్తిమీర వాడకం వల్ల మనం చేసే వంటలు చూడడానికి అందంగా ఉండడంతో పాటు మంచి వాసన వస్తూ చాలా రుచిగా ఉంటాయి.కొత్తిమీరతో కొత్తిమీర చట్నీ ఇంకా కొత్తిమీర రైస్ వంటి వాటిని కూడా తయారు చేస్తూ ఉంటాము.ఇక వంటల్లో కొత్తిమీరను వాడడం వల్ల రుచితో పాటు మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు ఉంటాయి. అయితే కొత్తిమీరని వంటల్లో వాడడానికి బదులుగా దీనిని జ్యూస్ గా చేసి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇక కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.అలాగే వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఇంకా వాతావరణ మార్పుల కారణంగా చాలా మంది తరుచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడుతూ ఉంటారు. అలాంటి వారు కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ ను తాగడం వల్ల గాయాలు ఇంకా దెబ్బలు త్వరగా మానుతాయి. అలాగే రక్తహీనత సమస్య తగ్గుతుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పులు ఈజీగా తగ్గుతాయి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో బాగా సహాయపడుతుంది. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల దంతాలు ఇంకా చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎముకలు చాలా ధృడంగా తయారవుతాయి. ఇంకా అంతేకాకుండా కొత్తిమీర జ్యూస్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధితో బాధపడే వారు ఈ జ్యూస్ ను తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే కొత్తిమీరతో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ విధంగా కొత్తిమీర జ్యూస్ మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# నడవడం కంటే పరిగెత్తటం మంచిదా?



నేటి కాలంలో చాలా మంది బరువుసమస్యతో బాధపడుతున్నా రు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అధిక కొలెస్ట్రాల్ తో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక మెడిసిన్స్, ఆయుర్వేద మందులు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ఇవి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. దీంతో అవసరమైన మెడిసిన్స్ కొన్ని తీసుకుంటూ పర్సనల్ గా కొన్ని రకాల వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు అని కొందరు పరిశోధకులు తేల్చారు. ప్రతిరోజు ఇలా చేయడం వల్ల త్వరగా బరువు తగ్గుతారని అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ నిర్వహించిన అధ్యయనం వెల్లడిస్తోంది.మహిళల్లో బరువు అధికంగా పెరగడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అమెరికా పరిశోధన సంస్థ తెలిపిన ప్రకారం బరువు అధికంగా ఉన్న వారిలో గర్భాశయం, రొమ్ము, పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గుండె సమస్యలు కూడా త్వరగా సంక్రమించే ప్రమాదం ఉంది. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకునేందుకు మెడిసిన్స్ మాత్రమే కాకుండా ప్రతిరోజూ ఇలాంటి వ్యాయామం చేయాలని అంటున్నారు.సాధారణంగా బరువు తగ్గడానికి ప్రతి ఒక్కరూ వాకింగ్ చేస్తున్నారు. అయితే వాకింగ్ చేయడం వల్ల శారీరక శ్రమ తక్కువగానే ఉంటుంది. దీంతో అధిక కేలరీలు కరుగవు. ఇదే సమయంలో నడవడం కంటే పరుగెత్తడం వల్ల ఎక్కువ కేలరీలు తగ్గించేంచుకునే అవకాశం ఉంటుంది. నడవడం కంటే పరుగెత్తిన వారిలో గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి ఎముకలు గట్టిపడతాయి. ఎముకల జాయింట్లను కూడా సంరక్షిస్తుంది. నడిచే వారిలో కంటే పరుగెత్తిన వారిలో చర్మ సమస్యలు కూడా దరిచేరవు. వీరిలో పోషకాలు సమృద్ధిగా సరఫరా అవుతాయి. వ్యర్థాలు త్వరగా బయటకు పోతాయి. రన్నింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు కదులుతాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చాలా మందిలో ఆస్టియోపోరోసిస్ ముప్పు కనిపిస్తుంది. కానీ పరుగెత్తిన వారిలో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందువల్ల నడవడం కంటే పరుగెత్తిన వారిలో దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉండవని అమెరికా పరిశోధకులు తేల్చారు.

# కొవ్వును కరిగించే ద్రాక్ష రసం..



పొట్ట చుట్టూ కొవ్వు భారీగా పేరుకుపోయిందా..? మీ శరీర ఆకృతిని మీరే అద్దంలో చూసుకోలేకపోతున్నారా..? బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకునేందుకు ముప్ప తిప్పలు పడుతున్నారా..? డోంట్ వర్రీ మీకు ద్రాక్ష రసం అద్భుతంగా సహాయపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే సామర్థ్యం ద్రాక్ష రసానికి ఉంది. రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే బెల్లీ ఫ్యాట్ మాయం అవ్వడమే కాదు మరెన్నో ఆరోగ్య లాభాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ఇంతకీ ఆ లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ద్రాక్ష రసాన్ని ఎలాంటి చక్కర వేయకుండా ఇంట్లోనే తయారు చేసుకోండి. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి.రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసాన్ని తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ద్రాక్ష రసం శరీరంలో వేడిని పుట్టించి.. కొవ్వును వేగంగా కరిగిస్తుంది. కొద్దిరోజుల్లోనే మీ బాన పొట్టను ఫ్లాట్ గా మారుస్తుంది. అలాగే ద్రాక్ష రసంలో ఎన్నో రకాల మినరల్స్, విటమిన్స్ ఉంటాయి.ప్రస్తుత ఈ చలికాలంలో కచ్చితంగా ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి. ద్రాక్ష రసంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ మన ఇమ్యూనిటీ పవర్ ను ఇంప్రూవ్ చేస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ద్రాక్ష రసం తాగడం వల్ల చలిని తట్టుకునే సామర్థ్యం లభిస్తుంది. చర్మం కూడా హెల్తీగా, హైడ్రేటెడ్ గా ఉంటుంది. అంతేకాదు రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జీర్ణ క్రియ వేగవంతంగా పనిచేస్తుంది. తలనొప్పి, నీరసం, అలసట వంటివి ఉన్నప్పుడు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే వెంటనే రిలీఫ్ అవుతారు. ఫుల్ ఎనర్జిటిక్ గా మారతారు. ఇక ద్రాక్ష రసంలో ఉండే కాల్షియం విటమిన్ కె ఎముకలను సైతం దృఢంగా మారుస్తాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం

క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.





## పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త

సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.



## విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకోచ్చాడు.







Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com